## క్రోధినామ ఉగాది అందరికీ శుభం చేకూర్చాలి ..



జగద్గిరిగుట్ట, ఏప్రిల్ 11 : క్రోధి నామ ఉగాది ప్రజలందరికీ శుభం చేకూర్చాలని పలువురు కవులు ఆకాంక్షించారు. జగద్గిరిగుట్ట మఖ్దూంనగర్ చైతన్యవిద్యానికేతన్‌లో గురువారం కరస్పాండెంట్ శివరాత్రి యాదగిరి ఆధ్వర్యంలో కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు నూతన సంవత్సర ప్రత్యేకత, సమకాలీన పరిస్థితులపై వక్తలు తమ కవితలు వినిపించారు. తెలుగు వినియోగం పెరగడంతోపాటు సమకాలీన సాహిత్యం చదవాలని సూచించారు. అనంతరం నిర్వాహకులు అతిథులు కవులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సాహితీవేత్తలు పురుషోత్తం, వాకిటిరాంరెడ్డి, నాగరాజు, రాజశేఖర్‌రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



మాదాపూర్ ఆదిత్యానగర్ ఈద్గా వద్ద సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, ముస్లింలు



కేపీహెచ్‌బీ కాలనీ ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, గౌసుద్దీన్, ముస్లిం సోదరులు



కుత్బుల్లాపూర్ : గాంధీనగర్ విజయనగర్ కాలనీ ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, కార్పొరేటర్ విజయశేఖర్‌గౌడ్, ముస్లింలు

# భక్తిశ్రద్ధలతో ఈద్-ఉల్-ఫితర్

రంజాన్ పండుగను గురువారం ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేలు అరెకపూడి గాంధీ, మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానంద్ ఈద్గాల వద్ద ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లింలు రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు చేపట్టి ప్రజలంతా సుఖంగా ఉండాలని ప్రార్థనలు చేయడం అభినందనీయమన్నారు. అన్ని మతాల ప్రజలు కలిసి ఉంటూ పండుగలను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ముస్లిం మత పెద్దలు, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

- శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్



కొండాపూర్ కార్పొరేటర్ షేక్ హమీద్‌పటేల్‌కు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, మియాపూర్ కార్పొరేటర్ శ్రీకాంత్



అల్లాపూర్ : కార్పొరేటర్ సబీహాబేగం దంపతులకు పూలమొక్క అందజేసి రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



జగద్గిరిగుట్టలో ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ కొలుకుల జగన్



ఆల్విన్ కాలనీ డివిజన్‌లో రంజాన్ ప్రార్థనల అనంతరం ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్



మూసాపేటలో రంజాన్ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేశ్,తదితరులు



దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్‌లో ఈద్గాలో ప్రార్థనలకు వెళ్తున్న కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ, ముస్లింలు



మియాపూర్ ఈద్గాలో ప్రార్థనల్లో పాల్గొన్న షరీఫ్, ముస్లిం సోదరులు



కొండాపూర్ : హఫీజ్‌పేట్‌లోని ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు



కేపీహెచ్‌బీ కాలనీ : రంజాన్ వేడుకల్లో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజేశ్వర్‌రావు, నాయకులు



ఫతేనగర్‌లో మైనార్టీలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ సతీశ్‌గౌడ్



మియాపూర్: ఆల్విన్ కాలనీ డివిజన్‌లో ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు






## బీసీని ముఖ్యమంత్రి చేసుకోవాలి

- అదే మన నినాదం కావాలి
- పూలే జయంతిలో వక్తలు
- హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్



మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

ఖైరతాబాద్, ఏప్రిల్ 11: 'దేశంలోని అన్ని రాష్ట్రాల్లో బీసీలు ముఖ్యమంత్రులుగా పనిచేశారు.. కాని ఉమ్మడి రాష్ట్రంతో పాటు తెలంగాణలోనూ ఆ పదవికి నోచుకోలేదు.. ఇక బీసీ ముఖ్యమంత్రే మన నినాదం కావాలని' అని వక్తలు స్పష్టం చేశారు. ఖైరతాబాద్‌లోని విశ్వేశరయ్య భవన్ ఆడిటోరియంలో నిర్వహణ కమిటీ చైర్మన్ చిన్న శ్రీశైలంయాదవ్ అధ్యక్షతన పూలే జయంతి జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర చిరంజీవులు, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేశ్‌చారి, తెలంగాణ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండా దేవయ్య పటేల్‌తో కలిసి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ జాతీయ మ్యానిఫెస్టోలోనే దేశంలో సమగ్ర కులగణన నిర్వహిస్తామని స్పష్టంగా పొందుపర్చిందన్నారు. ఇప్పటికే బీసీ కులగణన కోసం అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశామని, అందుకు రూ. 150 కోట్లు వెచ్చిస్తూ జీవో జారీ చేశామని గుర్తుచేశారు. శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. పూలే విగ్రహాన్ని రాష్ట్ర రాజధానిలో ఏర్పాటుచేయాలని, ఐదు ఎకరాల్లో బీసీ భవన నిర్మించాలన్నారు. నాయకులు కుల్కచర్ల శ్రీనివాస్‌ముదిరాజ్, నవీన్‌యాదవ్, పల్లె లక్ష్మణ్‌గౌడ్, వేముల వెంకటేశం, కకకాల శ్యామ్‌కుర్మ, గొడుగు మహేశ్‌యాదవ్, తాటికొండ విక్రమ్‌గౌడ్, యాదగిరి, మణిమంజరి, కోల శ్రీనివాస్, ఈశ్వరమ్మ, శ్రీణివాస్‌గౌడ్, శంకర్ రజక, తారకేశ్వరి, నరేందర్, తెలంగాణ మున్నూరు కాపు సంఘం గ్రేటర్ అధ్యక్షుడు ఆర్వీ మహేందర్ పాల్గొన్నారు.


## ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు





కొండాపూర్, ఏప్రిల్ 11 : ఉగాది, రంజాన్ సెలవుల సంద ర్భంగా గురువారం మాదాపూర్‌లోని శిల్పారామంలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. బెంగుళూరుకు చెందిన ప్రముఖ భరతనాట్య కళాకారిణి భావన వెంకటేశ్వర, ధన్యశ్రీలు పుష్పాంజలి, గణేశాకృతి, త్రినాథకౌతం, శృంగారపురాధీశ్వరి, తిల్లాన అంశాలను భరతనాట్య రూపకంలో నర్తించి అలరించారు. అనంతరం అమృత ఆర్ట్స్ అకాడమీ గురువు సాయిగీత తన శిష్య బృందంతో కలిసి బ్రహ్మాంజలి, మూషికవాహన, నర్తనం గణపతిమ్, రామాయణ శబ్ధం, కృష్ణ శబ్దం, బాలగోపాలా తరంగం, శంకర శ్రీగిరి, ఆనంద తాండవం, కొలువైతివా రంగసాయి, ధనశ్రీ తిల్లాన అంశాలను కూచిపూడి రూపకంలో నర్తించిన తీరు ఆద్యంతం ఆకట్టుకుంది.

## కేఎం ప్రతాప్‌తో ఎమ్మెల్సీ పట్నం భేటీ



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 11 : ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి గురువారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షుడు కేఎం ప్రతాప్‌ను కుత్బుల్లాపూర్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డి విజయంపై చర్చించారు. కార్యక్రమంలో యువ నాయకులు కేపీ విశాల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన లారీ

జీడిమెట్ల, ఏప్రిల్ 11 : జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం సిమెంట్ లోడుతో వేగంగా వెళ్తున్న లారీ ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును ఢీ కొట్టింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జీడిమెట్ల ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు గురువారం మధ్యాహ్నం ప్రయాణికుల ఎక్కించుకునేందుకు డిపో సమీపంలోని బస్టాప్‌లో వేచి ఉంచారు. అదే సమయంలో సూరారం ప్రధాన రహదారిలో సిమెంట్ లోడుతో ఓ లారీ వేగంగా దూసుకవచ్చి ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టింది. దీంతో బస్సు వెనుక స్వల్పంగా ధ్వంసమైంది. ఆ సమయంలో బస్సులో కొందరు ప్రయాణికులు మాత్రమే ఉన్నారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పినట్లయింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## 'కూకట్‌పల్లి'లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ,ఏప్రిల్ 11: కూకట్‌పల్లి (కేపీహెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో గురువారం కూరగాయల ధరలు(కేజీ-రూపాయలు) ఇలా ఉన్నాయి. టమాట-17, వంకాయ -18, బెండకాయ -45, పచ్చిమిర్చి -55, బజ్జి మిర్చి- 35, కాకరకాయ-32, బీరకాయ- 35, క్యాబేజి-21, ఫ్రెంచ్‌బీన్స్-40, క్యారెట్ -32, కాలీఫ్లవర్ -18, దొండ-18, చిక్కుడు- 50, గోరుచిక్కుడు-35, బీట్‌రూట్ -23, క్యాప్సికం- 60, ఆలుగడ్డ -32, కీరా-20, దోసకాయ- 17, సొరకాయ-9, పొట్లకాయ(1)-18, కందగడ్డ- 60, ఉల్లి పొరక -60, ఉల్లిగడ్డ -20, మామిడికాయ- 10 నుంచి 15, అరటికాయ-8 నుంచి 9, చామగడ్డ -35, ముల్లంగి(1)-4 నుంచి 5, మొరంగడ్డ -21, గుమ్మడికాయ- 40, నిమ్మకాయలు- 55 నుంచి 60, మునగకాయ-4 నుంచి 5, బొప్పాయి-40, ఎండుమిర్చి 200, అల్లం 180, వెల్లుల్లి 220, చింతపండు 140 రూపాయలుగా ఉన్నాయి.

## గంజాయి స్వాధీనం

మేడ్చల్,ఏప్రిల్ 11: మండలంలోని రేకుల బావి వద్ద గురువారం ఎస్ఓటీ పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా కూలీ పనులు చేసే ఒడిశా రాష్ట్రానికి చెందిన గిరిధారి, తిరుమలగిరికి చెందిన డెలివరీ బాయ్‌గా పనిచేసే రోహిత్‌కుమార్‌ను తనిఖీ చేశారు. బ్యాగులో రెండు కిలోల గంజాయి లభించింది. వెంటనే ఇద్దరినీ అదుపులోకి తీసుకొని,గంజాయి, సెల్‌ఫోన్, తూకం యంత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు.

# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని గురువారం శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. వివేకానందనగర్ డివిజన్ ఆర్‌పీ కాలనీలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు. పూలే విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గొప్ప సంఘ సంస్కర్తగా, సామాజిక వేత్తగా, కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమాల్లో మేయర్లు, కార్పొరేటర్లు, అధికారులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

- శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్




మియాపూర్ : వివేకానందనగర్ డివిజన్‌లో జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ రోజాదేవి, తదితరులు



కూకట్‌పల్లి జోనల్ ఆఫీస్‌లో పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జడ్సీ అభిలాష, అధికారులు, సిబ్బంది



గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో పూలేకు నివాళులర్పిస్తున్న డీసీ మల్లారెడ్డి, అధికారులు, సిబ్బంది



బాలానగర్ : ఓల్డ్‌బోయిన్‌పల్లిలో..



జగద్గిరిగుట్టలో సీపీఐ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఆ పార్టీ నాయకులు



కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో పూలే జయంతి వేడుకల్లో హజరైన డీసీ నర్సింహా, అధికారులు, సిబ్బంది



హెచ్ఏఎల్‌లో జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న ఓబీసీ నేతలు



కొండాపూర్ : చందానగర్ తపస్వి ఫౌండేషన్ అనాథ శరణాలయంలో..



కేపీహెచ్‌బీ కాలనీలో జ్యోతిరావు పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



కూకట్‌పల్లి జనసేన కార్యాలయంలో పూలేకు నివాళులర్పిస్తున్న ఆ పార్టీ నేతలు



కూకట్‌పల్లి ఆర్టీసీ డిపోలో పూలే జయంతి సందర్భంగా కేక్ కట్ చేస్తున్న డీఎం ఇసాక్, అధికారులు



అల్లాపూర్ : హరినగర్‌లో పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నర్సింహా, బస్తీవాసులు



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాజీవ్‌గాంధీనగర్‌లో మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు


**IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT JANGAON**

O.S.NO. 364 OF 2018

Between:
Butreddy Pratap Reddy ...Petitioner/Plaintiff
And
Butreddy Narsi Reddy & Others ...Respondents/Defendants

To
Smt. Donga Andaloo W/o Narsimha Reddy, R/o H.No. 7-1329-187, Saibaba Nagar, Near Shiva Temple Jeedimetla, Quthbullapur Mdl, Malkajgiri Dist.

**NOTICE**

Madam,

Please take notice that the Petitioner/Plaintiff has filed the above suit against you and (5) others for partition and seperate possession in respect of schedule property and the same is posted on 16-4-2024 for your appearance.

Hence you are directed to appear before the court on 16-4-2024 at 10.30 AM and answer your claim, failing which the matter will be decided in your absence.

"BY ORDER OF THE COURT"

Jangaon, Dt: 11-4-2024

Sd/- **C. SUDHIRANJAN** B.A.,LL.B
Advocate, H.No. 1-2-349/B, Geeta Nagar, Jangaon. Cell: 9849425165